సీఎం పర్యటన విజయవంతం చేద్దాం

- నంద్యాల, కర్నూలు జిల్లాల అధ్యక్షులు కాటసాని, బీవై రామయ్య
- ఎమ్మెల్యే స్వగృహంలో కార్యకర్తల సమావేశం
- హాజరైన నాలుగు మండలాల నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

కల్లూరు: జిల్లాలో ఈ నెలలో జరిగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేద్దామని వైఎస్‌ఆర్‌సీపీ నంద్యాల, కర్నూలు జిల్లాల అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మేయర్ బీవై రామయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. త్వరలో పాణ్యం నియోజకవర్గ పరిధిలో జరిగే విద్యాదీవెన నిధుల విడుదల కార్యక్రమానికి సీఎం రానున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే కాటసాని తన స్వగృహంలో కల్లూరు అర్బన్, గ్రామీణ, ఓర్వకల్లు, పాణ్యం, గడివేముల మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ల పిల్లలు చదువుకునేందుకు ఇబ్బంది పడకూడదని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకాల ద్వారా పైసా ఖర్చులేకుండా వారు ఉన్నత చదువులు చదువుకుంటున్నారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వ చ్చాక ఎంతో మంది ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ తమ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. అమ్మఒడి పేరు తో తల్లుల ఖాతాలో ప్రతి ఏడాది రూ. 15వేలు వేస్తున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. టీడీపీ, ఎల్లో మీడియా చేస్తున్న అసత్య ప్రచారాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు.

చెప్పాడంటే చేస్తారు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏదైనా చెప్పాడంటే చేస్తారని వైఎస్‌ఆర్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షు డు,నగర మేయర్ బీవై రామయ్య అన్నారు. విద్య, వైద్యానికి పేదలు ఇబ్బందులు పడకూడదని ఆ రెండు ఉచితంగా అందజేస్తున్నారన్నారు. ఇప్పటికే నాడు-నే డు పేరుతో పాఠశాలలు, ఆసుపత్రులను పూర్తి స్థాయి లో అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా కరోనా సమయంలో పేదల కోసం సంక్షేమ పథకాలనుఅమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దే అన్నారు. అయితే, ప్రస్తుతం ఎన్నికల సమీపిస్తుండటంతో ప్రతిపక్ష పార్టీలు మాయమాటలు చెబు తున్నారని,వారిని నమ్మవద్దన్నారు. ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీనాయకులకు సూచించారు. కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, నగరపాలక సంస్థ కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్లకు చెందిన డైరెక్టర్లు, పార్టీ మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భవన అనుమతి ఫీజు బకాయిలు చెల్లించాలి

కర్నూలు (టౌన్) : నగరపాలక పరిధిలో భవన నిర్మాణాలకు సంబంధించి అనుమతుల ఫీజులు తప్పనిసరిగా చెల్లించాలని అధికారులు పేర్కొన్నారు. ఎన్ని సార్లు నోటీసులు జారీ చేసినా స్పందించని భవన యజమానులపై నగరపాలక పట్టణ ప్రణాళిక విభాగం లోక్ అదాలత్‌ను ఆశ్రయించింది. విచారణలో భాగంగా శనివారం స్థానిక నగరపాలక కార్యాలయ ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. నోటీసులు అందుకున్న వారు బకాయిలు చెల్లించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిటీ ప్లానర్ మోహన్ కుమార్ మాట్లాడుతూ లోక్ అదాలత్ నోటీసులకు స్పందించిన పలువురు భవన యజమానులు బకాయిలు చెల్లించినట్లు చెప్పారు. ఒక్కరోజు రూ.23 లక్షలు చెల్లించారని, మరో 5 రోజుల గడువు లోపు మిగతా మొత్తం వసూలు అవుతుందని చెప్పారు. లోక్ అదాలత్ నోటీసులకు స్పందించకుంటే భవనాలను సీజ్ చేస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రంగస్వామి, శశిలత, బిల్డింగ్ పర్యవేక్షకులు మంజులమ్మ, మస్రత్ అలీఖాన్, సుబ్బన్న, భార్గవ్, నరసింహులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జర్నలిస్టులు విధిగా బీమా చేయించుకోవాలి



బీమా పత్రాలు అందిస్తున్న డాక్టర్ శంకరశర్మ

కర్నూలు(హాస్పిటల్): సమయపాలనలేని విధంగా విధులు నిర్వహించే జర్నలిస్టులు తమ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ బి. శంకరశర్మ అన్నారు. శనివారం గాయత్రి ఎస్టేట్‌లోని తన క్లినిక్‌లో పలువురు జర్నలిస్టులకు ఆయన ప్రమాద బీమా చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు, నీటి ప్రమాదంలో మృతి చెందిన వారికి ఈ బీమా వర్తిస్తుందని, జర్నలిస్టు కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందుతుందని తెలిపారు. నామినీగా భార్య, కుమారుడు, కూతురులలో ఎవరో ఒకరిని పెట్టుకోవచ్చన్నారు.

కనం రాజేంద్రన్ మరణం ఉద్యమాలకు తీరనిలోటు

కర్నూలు(సెంట్రల్) : భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జాతీయ కార్యదర్శి, కేరళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనం రాజేంద్రన్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్.లెనిన్‌బాబు అన్నారు. శనివారం సీపీఐ కార్యాయంలో నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన రాజేంద్రన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజేంద్రన్ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, సీపీఐలలో కీలకంగా వ్యవహరించారన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు, బీసన్న, శరత్‌కుమార్, దస్తగిరి, రామచంద్ర, బాబయ్య, సురేంద్ర, విజయ, ప్రేమలత పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కర్నూలు(సెంట్రల్) : అఖిల భారత కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియగాంధీ జన్మదిన వేడుకలను ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కె.బాబురావు అధ్యక్షతన కేకు కట్ చేశారు. సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటిమారెప్ప, నాయకులు జాన్‌విల్సన్, ఎ.కరుణాకరబాబు, దామోదరం రాధాకృష్ణ, జయలక్ష్మి, బతుకన్న, ప్రమీళ, వెంకట సుజాత, ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు.

ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సభలను జయప్రదం చేయండి

కర్నూలు(సెంట్రల్): ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో భాగంగా డిసెంబర్ 15వ తేదీన నిర్వహించే ప్రదర్శన, బహిరంగ సభలను జయప్రదం చేయాలని సీఐటీయూ నగర అధ్యక్షుడు ఆర్.నరసింహులు పిలుపునిచ్చారు. శనివారం సూర్యనారాయణ భవన్‌లో యూనియన్ నగర నాయకుడు జి.ఏసు అధ్యక్షతన మట్టి అడ్డా కార్మికుల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో కర్షకుల సమస్యల పరిష్కారంపై పలు తీర్మానాలు చేసే అవకాశం ఉందన్నారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నదాతలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, వెంకటరాముడు, మల్లుకల్లు, దాసు, ఈశ్వరమ్మ, శేషమ్మ, శాంతమ్మ, సరోజమ్మ, మరయమ్మ, రమాదేవి, ఎల్లమ్మ పాల్గొన్నారు.

విధుల్లో చేరిన విద్యుత్ ఎస్ఈ

కర్నూలు(రాజ్‌విహార్): దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కర్నూలు ఆపరేషన్స్ ఎస్ఈ ఎం. ఉమాపతి విధుల్లో చేరారు. మిచాంగ్ తుపాన్ కారణంగా నెల్లూరు జిల్లాలో అస్తవ్యస్తమైన విద్యుత్ వ్యవస్థను సరి చేసేందుకు 160 మందితో నాలుగు బృందాలు సోమవారం ఇక్కడి నుంచి వెళ్లాయి. అక్కడ 50 శాతానికి పైగా విద్యుత్ పనులు పూర్తి అయ్యాయి. ఈక్రమంలో జిల్లాలో సీఎం పర్యటన ఖరారు కావడంతో ఆయన శనివారం తిరిగి కర్నూలుకు వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

అక్మాస్ అబాకస్ పోటీల్లో జయకేతనం



విద్యార్థులను అభినందిస్తున్న ఎస్పీ కృష్ణకాంత్

కర్నూలు: అక్మాస్ అబాకస్ పోటీల్లో కర్నూలు రైమ్స్ అకాడమి విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విజయకేతనం ఎగురవేశారు. ఈ నెల 3వ తేదీన మలేషియా దేశ రాజధాని కౌలాలంపూర్‌లో నిర్వహించిన ఈ పోటీలలో ఆ అకాడమికి చెందిన 12 మంది విద్యార్థులు పాల్గొని గ్రాండ్ చాంపియన్, చాంపియన్, రన్నర్ చాంపియన్లుగా విజయం సాధించారు. వీరిని ఎస్పీ కృష్ణకాంత్ తన క్యాంప్ కార్యాలయంలో శనివారం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో రైమ్స్ అకాడమి డైరెక్టర్ రూప, టీచర్లు యమున, భార్గవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా..ఉత్సాహంగా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, చిత్రంలో మేయర్ రామయ్య, ఎమ్మెల్సీ మధుసూదన్, కమిషనర్ భార్గవ్‌తేజ

- నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కార్తీక వన భోజనం
- హాజరైన మేయర్, ఎమ్మెల్యేలు, మున్సిపల్ ఉద్యోగులు



వనభోజనం చేస్తున్న దృశ్యం

కర్నూలు(టౌన్): నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం శనివారం సందడిగా సాగింది. మండల పరిధిలోని గార్గేయపురం రోడ్డులోని నగర వనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మేయర్ బీవై రామయ్య, కమిషనర్ భార్గవ్‌తేజతో పాటు డిప్యూటీ మేయర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు నగరపాలక సంస్థలోని అన్ని విభాగాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. మహిళా కార్పొరేటర్లు, మహిళా ఉద్యోగులు ఆటవిడుపుగా వీల్‌చైర్స్, అంతక్షరీ ఆడారు. కొందరు ఉత్సాహంగా సినిమా పాటలకు డ్యాన్స్ చేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌తో పాటు పలువురు నగర వనంలో కొంతసేపు బోటు షికారు చేశారు. కార్తీక వనభోజనం పేరుతో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది అందరం ఒకచోట చేరి కాలక్షేపం చేయడం మంచి పరిణామమని మేయర్, ఎమ్మెల్యేలు అన్నారు. నగరపాలక కమిషనర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అభినందనలు తెలియజేశారు. అనంతరం అందరు కలిసి సహపంక్తి భోజనం చేశారు. అంతకు ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతి జన్మదినం సందర్భంగా మేయర్, ఎమ్మెల్యేలు కేక్ కట్ చేశారు.

17న భగవద్గీతపై రాత పరీక్ష

కర్నూలు(అర్బన్): శ్రీ గీతా జయంతిని పురస్కరించుకుని జాగీర్దార్ మధ్వ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 17న శ్రీ భగవద్గీత ఆధారంగా రాత పరీక్ష నిర్వహిస్తున్నట్లు సమితి ట్రస్టీ ఆర్. సుధారాణి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. దేవనగర్ సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఉదయం 10 గంటలకు గీతా నిధి పేరుతో 7వ అధ్యాయం నుంచి 12వ అధ్యాయం వరకు ఈ పరీక్ష ఉంటుందన్నారు. వివరాలకు 89850 94070 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

కార్తీక పూజలు

కర్నూలు కల్చరల్: కార్తీక మాసం చివరి శనివారాన్ని పురస్కరించుకుని కార్తీక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో వీఆర్ కాలనీలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి తిరునామం ఆకారంలో ప్రమిదలను ఏర్పాటు చేసి జ్యోతులను వెలిగించారు. సమితి కార్యాధ్యక్షులు పద్మావతి, స్వప్నా, ఉమాదేవి, అనిత, అనురాధ, జయలక్ష్మి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ భారతి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మేయర్ బీవై రామయ్య, ఎమ్మెల్యేలు కాటసాని, హాఫీజ్‌ఖాన్, సుధాకర్, కంగాటి శ్రీదేవి

కర్నూలు(రాజ్‌విహార్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతి జన్మదిన వేడుకలు శనివారం స్థానిక బిర్లాగేట్ వద్ద ఉన్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యర్తల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ కర్నూలు, నంద్యాల జిల్లాల అధ్యక్షులు బీవై రామయ్య, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు హాఫీజ్‌ఖాన్, కంగాటి శ్రీదేవి, డాక్టర్ సుధాకర్, మాజీ ఎంపీ బుట్టా రేణుక, కేడీసీసీ బ్యాంక్ చైర్ పర్సన్ విజయ మనోహరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మహేశ్వరరెడ్డి, నాయకులు మద్దయ్య, శ్వేతారెడ్డి, ధనుంజయ ఆచారి, కర్నాటి పుల్లారెడ్డి, సత్యం యాదవ్, ప్రశాంత్, యూనుస్, రాజేష్ పాల్గొన్నారు.

27లోపు ఓటరు సవరణ అర్జీలు పరిష్కరించాలి



అర్జీలపై విచారణ జరుపుతున్న ఆర్‌డీఓ హరిప్రసాదు

కర్నూలు(సెంట్రల్) : ఓటరు సవరణ జాబితాలో మార్పులు, చేర్పుల కోసం వచ్చిన అర్జీలను ఈనెల 27లోపు పరిష్కరించాలని ఆర్‌డీఓ హరిప్రసాదు బీఎల్‌ఓలను ఆదేశించారు. శనివారం ఆయన కర్నూలు మండలంలోని పంచలింగాల, ఈ.తాండ్రపాడు గ్రామాల పరిధిలోని పోలింగ్ బూతులు వరుసగా 37,46 ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వచ్చిన అర్జీలపై ఇంటింటా తనిఖీ చేయాలన్నారు. కొత్తగా ఓటరు నమోదుకు వచ్చిన అప్లికేషన్లకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జనవరి 5వ తేదీన తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్న నేపథ్యంలో అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన బీఎల్‌ఓలకు సూచించారు.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.మునెప్ప

కర్నూలు(సెంట్రల్): ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శులు జి.వామనమూర్తి, ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు. శనివారం కర్నూలులోని దేవీఫంక్షన్ హాలులో రాయలసీమ స్థాయి ఆటో డ్రైవర్ల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆటోలు రోడ్లపై వెళ్లే సమయంలో ట్రాఫిక్ ఇబ్బందుల పేరుతో పోలీసులు, రవాణా శాఖాధికారులు భారీగా పెనాల్టీలు వేసేందుకు ఆస్కారమిచ్చిన జీఓలు 21, 31లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి డ్రైవర్లకు పీఎఫ్, ఈఎస్ఐతో పాటు పెన్షన్ ఇవ్వాలన్నారు. కాగా, ఆటో డ్రైవర్ అనారోగ్యంతో చనిపోతే రూ.5 లక్షలు, ప్రమాదంలో చనిపోతే రూ.10 లక్షలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం ఈనెల 13న రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ కార్యదర్శులు కృష్ణయ్య, అన్నయ్య, నాయకులు సాంబశివుడు, తిరుపతి జిల్లా కార్యదర్శి శివ, అనంతరంపురం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, నంద్యాల జిల్లా అధ్యక్షుడు రఘురామమూర్తి పాల్గొన్నారు.

సమాజంపై అవగాహన పెరగాలి



విద్యార్థినులకు శానిటరీ న్యాప్‌కిన్స్ అందిస్తున్న దృశ్యం

కర్నూలు(అర్బన్): విద్యార్థినులు చదువుతో పాటు సమాజంపై అవగాహన పెంచుకోవాలని న్యాయవాది హేమలతారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక బీ క్యాంప్‌లోని నెంబర్: 2 ఎస్‌సీ బాలికల వసతి గృహంలో ఆదివాసీ సమాజం, ఆరోగ్యం, జెండర్, ఆలోచన, నైపుణ్యాలు, మీడియా, మన భవిష్యత్ తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన హేమలతా రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అసమానతలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా పోరాటం చేసిన ఫలితంగానే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు సాధ్యమయ్యాయన్నారు. మహిళలు అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. వసతి గృహ సంక్షేమాధికారిణి శిరీష మాట్లాడుతూ విద్యార్థినులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే ఆయా రంగాల్లో రాణించేందుకు ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే విద్యార్థినులకు శానిటరీ న్యాప్‌కిన్స్ అందించారు.

కాంగ్రెస్ అవినీతి పార్టీ



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

కర్నూలు(సెంట్రల్/ కల్చరల్:): కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహు ఇంట్లో రూ.200 కోట్ల నగదు దొరకడం ఆ పార్టీ అవినీతికి నిదర్శనమని, వెంటనే ఆ ఎంపీపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరినీలకంఠ డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అవినీతిమయం అయిందన్నారు. తమ పార్టీ లక్ష్యం అవినీతిని అంతం చేయడమేనన్నారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

- కాంగ్రెస్ పార్టీ అవినీతిమయమని, నల్లధనానికి కేరాఫ్ అడ్రస్ ఆ పార్టీ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ విమర్శించారు. శనివారం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాములు యాదవ్, కేశవ చౌదరి, ఉపేంద్ర, భరత్, సాయి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్

మాస్టర్ అథ్లెటిక్స్‌లో కేవీఆర్ లెక్చరర్‌కు పతకం

కర్నూలు (టౌన్) : తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ స్టేడియంలో ఈనెల 8 వ తేదీ నుంచి ప్రారంభమైన 42 వ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో కర్నూలు కేవీఆర్ కళాశాలకు చెందిన లెక్చరర్ బి. లత (35 సంవత్సరాలు పైబడిన విభాగంలో) రెండో స్థానంలో నిలిచి పతకం సాధించారు. 5 కిలో మీటర్ల విభాగంలో విజేతగా నిలిచిన లెక్చరర్‌ను కళాశాల అధ్యాపక బృందం అభినందనలు తెలియజేసింది.

ఫుట్‌బాల్ విజేతలు రిడ్జ్, మాంటిస్సోరి పాఠశాలలు

కర్నూలు (టౌన్) : నగరంలోని స్థానిక బి. క్యాంపు క్రీడా మైదానంలో రెండు రోజులుగా జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లూ క్లబ్స్ గ్రాస్‌రూట్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ శనివారం సాయంత్రం ముగిసింది. అండర్-7 బాలికల విభాగంలో రిడ్జ్ పాఠశాల, మాంటిస్సోరి ఏ.క్యాంపు పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. అండర్-12 బాలికల విభాగంలో బి. క్యాంపు ఫుట్‌బాల్ జట్టుపై 2-1 స్కోర్‌తో రిడ్జ్ పాఠశాల జట్టు విజేతగా నిలిచింది. అండర్ -12 బాలుర విభాగంలో బి. క్యాంపు క్లబ్ రిడ్జ్ పాఠశాల జట్టుపై 3-1 స్కోర్‌తో విజయం సాధించింది. అండర్-7 విభాగంలో మాంటిస్సోరి జట్టుపై రిడ్జ్ పాఠశాల జట్టు 2-1 స్కోర్‌తో గెలుపొందింది. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు శ్రీనివాసులు, విజయ్‌కుమార్, కోచ్ చంద్రశేఖర్, డీఎస్‌డీవో రాజు, పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

కర్నూలు (టౌన్): ఇటీవల కడప జిల్లాలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను టీడీపీ నాయకులు టీజీ భరత్ శనివారం అభినందించారు. రాయలసీమ ఫిట్నెస్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కిడ్స్ వరల్డ్‌లో సాధన చేసే తైక్వాండో క్రీడాకారులు పతకాలు సాధించారు. స్థానిక మౌర్య ఇన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీజీ మాట్లాడుతూ కర్నూలు నగరాన్ని స్పోర్ట్స్‌సిటీగా తీర్చిదిద్దేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో తైక్వాండో కోచ్ సతీష్‌కుమార్, న్యాయవాది శ్రీధర్, యూఆర్‌బీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఊట్ల రమేష్, సీనియర్ మాస్టర్ వీరేష్‌బాబు పాల్గొన్నారు.

నేడు వన భోజన మహోత్సవాలు

కర్నూలు(అర్బన్): పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నగర శివారులోని వెంకాయపల్లె ఎల్లమ్మ దేవాలయం సమీపంలోని శ్రీనివాస గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు వాల్మీకి/ బోయ కులస్తుల వనభోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ నేతలు కుబేరస్వామి, తలారి క్రిష్ణనాయుడు, బేతం కృష్ణుడు తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సాయంత్రం 4 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ...

బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంకల్‌బాగ్ హరిహర క్షేత్రం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం కార్తీక వనభోజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు కల్లె చంద్రశేఖరశర్మ, కార్యదర్శి హెచ్‌కే రాజశేఖర్‌రావు, సలహాదారు హెచ్‌కే మనోహర్‌రావు తెలిపారు. శనివారం స్థానిక దేవాలయంలో వనభోజన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమానికి స్మార్త, వైష్ణవ, మధ్వ శాఖా బేధాలు లేకుండా బ్రాహ్మణులందరు కుటుంబ సమేతంగా హాజరు కావాలన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు కల్చరల్ : ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న డిమాండ్ చేశారు. శనివారం ఎస్టీయూ సలాం ఖాన్ ఎస్టీయూ భవన్‌లో జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎస్టీయూ పూర్వపు అధ్యక్షుడు ఇ.షన్మూర్తి, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల జీవిత బీమా, ఆర్జిత సెలవు, కరువు భత్యం, 11వ పీఆర్‌సీ భవిష్య నిధి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జీవో నెం .117 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు గోకారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న రాజు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్, ఉపాధ్యాయ వాణి జిల్లా కన్వీనర్ దేవదాసు, తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'లో డిజిటల్ అసిస్టెంట్లు కీలకం

కర్నూలు (టౌన్): రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుంచి నిర్వహిస్తున్న ఆడుదాం- ఆంధ్ర క్రీడల నిర్వహణలో డిజిటల్ అసిస్టెంట్లు కీలకమని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ప్రాంగణంలోని మండల పరిషత్ సమావేశ హాలులో జిల్లా స్థాయిలో సచివాలయాల్లో పనిచేసే డిజిటల్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్‌డీవో మాట్లాడుతూ సచివాలయాల పరిధి నుంచి నిర్వహిస్తున్న క్రీడల సమాచారాన్ని ఎప్పటి కప్పుడు నమోదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని క్రీడల విజయవంతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్ఏ కోచ్‌లు పాల్గొన్నారు. ఈనెల 4,5 తేదీల్లో విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి డిజిటల్ అసిస్టెంట్ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.